## రేపు జాతీయ లోక్ అదాలత్

కుషాయిగూడ: రేపు జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.మధుసూదన్‌రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని జిల్లా కోర్టులో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సివిల్, క్రిమినల్, వివాహ, కుటుంబ, చెక్‌బౌన్స్, యాక్సిడెంట్, బ్యాంకు రికవరీ వంటి కేసులను పరిష్కరిస్తారన్నారు. లోక్ అదాలత్‌లో పాల్గొని సత్వర న్యాయం పొందాలన్నారు.

## విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: విద్యుత్ సరఫరాలో లోపాలను అధ్యాయనం చేసి సరఫరా చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బోయిన్‌పల్లిలోని తన కార్యాలయంలో గురువారం విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిరంతరం విద్యుత్ సరఫరా కోసం తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో లోపాలను అధ్యాయనం చేసి సరఫరా చేయాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డీఈలు సుభాష్, సుచిత్రనాథ్, ఏడిఈలు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జగదీష్‌గౌడ్, బద్దం పరుశురాంరెడ్డి, మేకల రాముయాదవ్, జీకే.హన్మంతరావు, పరమేష్, మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



సిబ్బందికి దుస్తులు పంపిణీ చేస్తున్న గంగరాజు

బోడుప్పల్: జేజీఆర్ ఉన్నత పాఠశాల నిర్వాహకులు గంగరాజు గురువారం మున్సిపల్ సిబ్బందికి నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంలో పరిసరాల పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులు చేసే సేవలు అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి విజయ్‌కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## చర్లపల్లి జైల్‌ను సందర్శించిన ట్రైనీ న్యాయమూర్తులు



కుషాయిగూడ: చర్లపల్లి కేంద్ర కారాగారాన్ని గురువారం జిల్లా కోర్టు ట్రైనీ న్యాయమూర్తుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా జైలు పర్యవేక్షణాధికారి సంతోష్‌కుమార్‌రాయ్ జైల్‌లో రోజువారి కార్యకలాపాలను వారికి వివరించారు. జైలులోని అన్నపూర్ణ, సంజీవనిల పనితీరును తెలిపారు. జైలు పరిశ్రమలు, ఉత్పత్తులు, జైల్ పనితీరు, ఖైదీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంస్కరణలను వారు ప్రశంసించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ వెంకట్‌రాం, జైళ్ల శాఖ ఐజీ మురళీబాబు, హైదరాబాద్ రేంజ్ ఐజీ డి.శ్రీనివాస్, ఉప పర్యవేక్షణాధికారులు ఎం.కృష్ణమూర్తి, శశికాంత్, కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



మౌలాలి: మౌలాలిలోని మోర్సీ మోడల్ స్కూల్‌లో గురువారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలు ఆకట్టుకున్నాయి. మౌలాలికి చెందిన విద్యార్థి ముస్తాకీమ్ ఖాన్ తయారు చేసిన చంద్రాయన్ ప్రాజెక్టు ఆకట్టుకుంది.

## పనులను త్వరగా పూర్తి చేయాలి



గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని జ్యోతినగర్‌లో రూ.14.7 లక్షలతో చేపట్టనున్న యూజీడీ పనులను ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ నవీన్, నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ



పూజలో మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్

గౌతంనగర్: గౌతంనగర్‌లో శ్రీసాయి క్యాటరింగ్ నిర్వాహకులు వై.శ్రీనివాసరావు గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప మహాపడి పూజలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యేలు ఆకుల రాజేందర్, మైనంపల్లి హన్మంతరావు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మోహన్‌రాజు గురుస్వామి, కాంత్రి గురుస్వామి, మండలిరాధాకృష్ణయాదవ్, రంగ విజయ్‌కుమార్, సుబ్రహ్మణ్య శర్మం, సూర్యం శ్రవణ్‌కుమార్, మణికంఠ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ బీరప్పగడ్డ కమ్యూనిటీ హాల్‌లో బారులుతీరిన దరఖాస్తు దారులు



దరఖాస్తు స్వీకరణలో చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



కుషాయిగూడ వార్డు కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



బోడుప్పల్‌లో ఫారంను అందజేస్తున్న సీడీఎంఏ హరిచందన

# ‘ప్రజాపాలన’కు పోటెత్తిన జనం

**ఎటుచూసినా దరఖాస్తుదారుల సందడి**

- ఉదయం 7 గంటల నుంచే క్యూలో..
- పలుచోట్ల గంటలోపే ఫారాలు ఖతం
- జిరాక్స్ షాపులకు పెద్దఎత్తున ప్రజలు
- ఒక్కో జిరాక్స్‌కు రూ.20 నుంచి రూ.30
- పలు కేంద్రాల్లో తప్పని ఇబ్బందులు



ఉప్పల్‌లో కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి, అధికారులు

ఉప్పల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమం తొలి రోజు గురువారం గందరగోళంగా ముగిసింది. కొన్నిచోట్ల దరఖాస్తులు అందుబాటులో లేక మరికొన్ని చోట్ల వచ్చిన దరఖాస్తుల కొరత ఏర్పడటం, మరి కొన్ని దరఖాస్తు ఫారాలు లభించక జిరాక్స్ సెంటర్లకు పరుగు పెట్టడం కనిపించింది. మొత్తానికి తొలిరోజు దరఖాస్తుల స్వీకరణ అవగాహన లేక అటు అధికారులు, దరఖాస్తు దారులు ఇబ్బంది పడ్డారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమానికి స్థానికులు పోటెత్తారు. ఎక్కడ చూసినా దరఖాస్తుదారులతో సందడి వాతావరణం నెలకొంది. ఉదయం 7 గంటలకే ఆయా కేంద్రాల వద్ద అధికారుల కోసం వేచి ఉన్నారు. కేంద్రం ప్రారంభించిన కొద్దిసేపటికే దరఖాస్తు ఫారాలు అయిపోవడంతో అప్పటి వరకు క్యూలో నిల్చున్న వారు కొన్ని ప్రాంతాల్లో ఆందోళన చేశారు. తిరిగి ఎవరికి వారు జిరాక్స్ తీసుకుని వచ్చి దరఖాస్తులు అందజేశారు. మొదటి రోజు కావడంతో దరఖాస్తు ఫారాలు నింపడానికి దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**తొలిరోజు 5 వేలకు పైగా..**

ప్రజాపాలన కార్యక్రమం తొలిరోజు ఉప్పల్ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్లలో 7,550 దరఖాస్తులు అధికారులు అందజేసినట్లు తెలిపారు. అందులో పూర్తి చేసిన దరఖాస్తులు దాదాపు 5 వేలకు పైగా స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

**ఎలాంటి ఇబ్బందులు లేకుండా...**

కుషాయిగూడ: ప్రజాపాలన కార్యక్రమం గురువారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ, చర్లపల్లి డివిజన్‌లలోని అన్ని కేంద్రాల వద్ద ప్రారంభమైంది. స్థానిక కార్పొరేటర్లు ప్రభుదాస్, బొంతు శ్రీదేవి కేంద్రాలను ప్రారంభించారు. ఉదయం నుంచే దరఖాస్తుల స్వీకరణను అధికారులు మొదలు పెట్టడంతో జనం బారులు తీరారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని కార్పొరేటర్లు అధికారులను ఆదేశించారు.

**దరఖాస్తు ఫారాల కోసం జిరాక్స్ షాపుల వద్ద..**

మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ, చర్లపల్లి డివిజన్లలో ప్రజాపాలన కేంద్రాల వద్ద మొదటి రోజు కొంత గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. దరఖాస్తు ఫారాలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కేంద్రాల వద్దకు చేరుకున్న జనం దరఖాస్తు ఫారాలు లేక పోవడంతో జిరాక్స్ షాపులను ఆశ్రయించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో బ్లాక్ అండ్ వైట్ ఫారాలను రూ.15–20, కలర్ ఫారాలు రూ.40–50 వెచ్చించి కొనుగోలు చేశారు.

**వార్డు సభలను పరిశీలించిన సీడీఎంఏ**

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వార్డు సభలను గురువారం కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్(సీడీఎంఏ) హరిచందన పరిశీలించారు. 12వ డివిజన్‌లోని అంబేడ్కర్‌నగర్, 25వ డివిజన్‌లో ఇందిరానగర్, 7వ డివిజన్‌లో లక్ష్మీనగర్ కమ్యూనిటీ హాల్‌లోని సెంటర్లను పరిశీలించారు. కౌంటర్ల ఏర్పాటు, దరఖాస్తుల స్వీకరణ విధానంపై సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాన్ శాంసన్, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, రాసాల వెంకటేశ్‌యాదవ్, తోటకూర అజయ్‌యాదవ్, కాటపల్లి లతా రాంచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపాలనలో దళారుల దందా**

కాప్రా: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో కొందరు దళారులు రెచ్చిపోయి సొమ్ము చేసుకుంటున్నారు. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం వార్డు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. దరఖాస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తామని చెప్పినా అది క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదు. ప్రజలకు దరఖాస్తులు అందుబాటులో లేకపోవడంతో జిరాక్స్ కేంద్రాలను ఆశ్రయించారు. ఇదే అదనుగా భావించిన కొందరు జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు ఒక్కో దరఖాస్తు ఫాంకు రూ.20 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నారు.

**సరైన సమాచారం లేక..**

కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ, నాచారం, మల్లాపూర్ డివిజన్లలో ఒక్కో డివిజన్‌కు 4 వార్డు కేంద్రాల చొప్పున మొత్తం 24 కేంద్రాలు ఏర్పాటు చేశారు. కానీ ఏ తేదీల్లో ఎక్కడెక్కడి కేంద్రాల వద్ద సిబ్బంది అందుబాటులో ఉంటారని మాత్రం క్షేత్రస్థాయిలో అధికారులు తీసుకెళ్లలేకపోయారు. దీంతో జనం ఎక్కడికి వెళ్లాలో తెలియక అయోమయానికి గురయ్యారు.

**అభయాస్తానికి బారులు**

రామంతాపూర్: రామంతాపూర్‌లో ఏర్పాటు చేసిన పలు కేంద్రాల్లో ప్రజలు గురువారం ఉదయం నుంచి బారులు తీరారు. రామంతాపూర్ పరిధిలోని నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్, జీహెచ్‌ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, ఓల్డ్ రామంతాపూర్ వార్డు కార్యాలయం, వివేక్‌నగర్‌లోని నూతన వార్డు కార్యాలయంలో దరఖాస్తు ఫారాలతో ఎక్కువగా మహిళలు బారులు తీరి క్యూలో నిలబడ్డారు.

**ప్రతి దరఖాస్తును స్వీకరించాలి**

మల్లాపూర్: ప్రతి దరఖాస్తులను అధికారులు స్వీకరించాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన పేరిట పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఓల్డ్ మల్లాపూర్‌లో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. తొందర పడకుండా జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులను అందజేయవచ్చన్నారు.

**నాచారంలో..**

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నాచారంలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ప్రారంభించారు. జిరాక్స్ సెంటర్‌లో రూ.30, రూ.50 పెట్టి దరఖాస్తు ఫారాలను కొనుగోలు చేయడం బాధాకరం అన్నారు.

**ప్రజాపాలన తొలిరోజే గందరగోళం**

మల్కాజిగిరి: మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్లలో ఏర్పాటు చేసిన ఎనిమిది కేంద్రాల వద్దకు ఉదయమే ప్రజలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. కేవలం 200 దరఖాస్తు ఫారంలు అందజేసిన అధికారులు తర్వాత బయట నుంచి తెచ్చుకోమని చెప్పడంతో జిరాక్స్ సెంటర్లలో కొనుగోలు చేసి దరఖాస్తులు అందజేశారు. కొన్ని సెంటర్ల వద్ద కొన్ని కాలనీలకు ఈ రోజు దరఖాస్తులు తీసుకోమని ప్రజలకు తిప్పి పంపారు. సెంటర్ల వద్ద ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ సెంటర్ల వద్ద ఏర్పాట్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

**మల్కాజిగిరి నియోజకవర్గంలో..**

అల్వాల్/గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మధుసూదననగర్ కమ్యూనిటీ హాల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రాంభించారు. బి–బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, బీకే.శ్రీనివాస్, జీఎస్‌వి.సతీష్‌కుమార్, రాంచందర్, నాగరాజు, ప్రవీణ్, సుమలతయాదవ్, లక్ష్మణ్, సంతోష్, రాందాస్ తదితరులు ఉన్నారు.

**అల్వాల్‌లో..**

అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి హాజరై దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి మధుసూదన్, ఆర్‌పి.శ్రీలత, వెంకటేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో దరఖాస్తులను స్వీకరణలో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



పీర్జాదిగూడలో సీడీఎంఏ డైరెక్టర్ అండ్ కమిషనర్ హరిచందన, మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి



సెంటర్‌ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు



అల్వాల్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి, ఉపకమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

## రాచకొండ సీపీ పర్యటన



వివరాలు అడిగి తెలుసుకుంటున్న రాచకొండ కమిషనర్

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో గురువారం రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు సందర్శించారు. ఆనంద్‌నగర్, వీరారెడ్డినగర్ వార్డు పరిధిలో పాల్గొని దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజల నుంచి సజావుగా దరఖాస్తులు స్వీకరించడానికి చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు ఆయన సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు





టోర్నమెంట్ కప్‌ను అందుకుంటున్న ఎస్‌బీఐ బెంగళూరు జట్టు ప్రతినిధులు

ఉప్పల్: ఆల్ ఇండియా ఎస్‌బీఐ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం సాయంత్రం ముగిశాయి. ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న టోర్నమెంట్‌లు ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎండీ(హెచ్ఆర్), సీడీవో మిశ్రా, హైదరాబాద్ సర్కిల్ సీజీఎం రాజేష్‌కుమార్, అమరావతి సీజీఎం నవీన్ చంద్రఝా ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. 16 జట్లు పాల్గొనగా ఈ ఉత్సవాల్లో చివరకు ఎస్‌బీఐ బెంగళూరు జట్టు అసాధారణమైన నైపుణ్యాలను ప్రదర్శించి విజయం సాధించిందన్నారు. రన్నరప్‌గా ఎస్‌బీఐ హైదరాబాద్ నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఇలాంటి పోటీలు ఔత్సాహికుల మధ్య స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

## ఘనంగా తిరుప్పావడ సేవ




మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం స్వామివారికి తిరుప్పావడసేవ (అన్నకూటోత్సవం) నిర్వహించారు. ఈ సందర్భంగా పులిహోర, ఇతర నైవేద్యాలతో స్వామి వారి రూపాన్ని సిద్ధం చేసి పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు, తులసి రమణాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# రాష్ట్రంలో నిజమైన పాలన ప్రారంభం




ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో కాంగ్రెస్ నేతలు తదితరులు





బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం



మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

ఉప్పల్: రాష్ట్రంలో నిజమైన ప్రజాపాలన ప్రారంభమైందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండా ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో దుబ్బ నర్సింహరెడ్డి, కంది ఆగిరెడ్డి, గుంటు కృష్ణారెడ్డి, బోరంపేట కృష్ణ, రఘుపతిరెడ్డి, తోఫిక్, జగన్నాథ్‌గౌడ్, ఈగ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**బోడుప్పల్‌లో ఘనంగా..**

బోడుప్పల్: బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, పులకండ్ల హేమలతా జంగారెడ్డి, బింగి జంగయ్య యాదవ్, కొత్త దుర్గమ్మ, కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, 19వ డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ శ్రీనివాస్, నేతలు వై.బాల్‌రాజ్‌గౌడ్, వెంకటేశ్‌గుప్తా, పోగుల దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం..**

అల్వాల్: ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఏ–బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్‌రెడ్డి అన్నారు. అల్వాల్ రాజీవ్ గాంధీ సర్కిల్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎల్.యాదగిరి, చంద్రశేఖర్, షేక్ అఫ్సర్, కృష్ణగౌడ్, బొబ్బిలి సురేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, కృష్ణాగౌడ్, సూర్యకిరణ్, సర్వేష్ యాదవ్, వీసర్‌మేరి తదితరులు ఉన్నారు.

**పదేళ్ల దోపిడీ అరికట్టి..**

మల్కాజిగిరి: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై పార్టీ జెండాను ఎగురవేశారు. పది సంవత్సరాల దోపిడీని అరికట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



కుషాయిగూడలో ఆవిర్భావ వేడుకల్లో ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి

కుషాయిగూడ: కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం కుషాయిగూడలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి, అంజిరెడ్డి, జలగం వెంకటేష్, గడ్డం యాదగిరి, సీతరాంరెడ్డి, పోచయ్యగౌడ్, పెద్ది శ్రీనివాస్, పెద్ది నాగరాజు, ప్రసాద్, పాకాల రాజు, అజీజ్, టిల్లు యాదవ్, లింగం, విఠల్‌నాయక్, ప్రవీణ్, అనిల్, నాగేష్, పూర్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.